# మోసపోతే గోసపడతం

- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణకు రక్షణ
- ఎన్నికలప్పుడు వచ్చే నాయకులను నమ్మొద్దు
- కాంగ్రెస్, బీజేపీ హామీలను నమ్మొద్దు
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- సంగారెడ్డి పట్టణంలో బ్రహ్మరథం



కంది : చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



సంగారెడ్డిలో చింతా ప్రభాకర్‌కు హారతి ఇస్తున్న మహిళ

సంగారెడ్డి/ కంది, నవంబర్ 21 : సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, మోసపోతే గోసపడుతామని, కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే కష్టాలు తప్పవని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సూచించారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని 6, 7, 8 27, వార్డుల్లో చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు మంగళహారతులతో చింతా ప్రభాకర్‌కు స్వాతగం పలికారు. డప్పు చప్పుళ్లతో పూల వర్షం కురిపిస్తూ క్రేన్ సాయంతో భారీ గజమాలను చింతా ప్రభాకర్‌కు వేసి స్వాగతం పలికారు. వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలకు మోసపోకుండా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా.. ఆపద వస్తే ఆదుకుంటానని, బీఆర్ఎస్‌కి ఓటేస్తే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు. సంగారెడ్డి పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనను గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని, ప్రజల సమస్యలే తన సమస్యలుగా గుర్తించి పరిష్కరిస్తానన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సోహైల్ అలీ, మంజులతానాగరాజుగౌడ్, పవన్‌నాయక్, షేక్ సాబేర్, కొత్తపల్లి శ్రీకాంత్ (నాని), కో–ఆప్షన్ సభ్యుడు గోవర్ధన్‌నాయక్, నాయులు బొంగుల రవి, నర్సింగ్‌రావు, బీరయ్య యాదవ్, డాక్టర్ శ్రీహరి, చిల్వరి మురళీధర్, మాజిద్ పాల్గొన్నారు.

**అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి**

కంది మండలంలోని గ్రామాలు సకల హంగులతో అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని చింతా ప్రభాకర్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి వివిధ పార్టీల నాయకులు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కంది మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలకు అతీతంగా గడపగడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి, బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి వివరించి, కారు గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.



సంగారెడ్డిలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్



కంది : చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు



సంగారెడ్డిలో చింతా ప్రభాకర్‌ను గజమాలతో సన్మానిస్తున్న కౌన్సిలర్ నాగరాజుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు



న్యాల్‌కల్ : డప్పూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్



కోహీర్ : ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి

# ఆశీర్వాదసభకు సన్నాహాలు

- 23న జహీరాబాద్ పట్టణ సమీపంలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ
- భారీగా జన సమీకరణ చేయాలి
- బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు

న్యాల్‌కల్/ ఝరాసంగం/ కోహీర్, నవంబర్ 21 : ఈ నెల 23న జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు మద్దతుగా నిర్వహించే ప్రజా ఆశీర్వాదసభకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నారని బీఆర్ఎస్ న్యాల్‌కల్ మండలాధ్యక్షుడు రవీందర్ తెలిపారు. న్యాల్‌కల్ మండలం డప్పూర్ గ్రామంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణ సమీపంలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు మండలంలోని గ్రామాల నుంచి 8వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ ప్రచారం చేస్తూ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడంతోపాటు సీఎం సభకు రావాలని ఆహ్వానించాలన్నారు. సీఎం సభను విజయవంతంలో క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ వైస్ చైర్మన్ గౌసుద్దీన్, నాయకులు నర్సింహరెడ్డి, భాస్కర్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

**ప్రజాశీర్వాదసభను విజయవంతం చేయాలి**

జహీరాబాద్‌లోని అల్గోల్ రోడ్డు అల్లాా కంపెనీ వద్ద ఈ నెల 23న మధ్యాహ్నం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్ఎస్ ఝరాసంగం మండలాధ్యక్షుడు వెంకటేశం కోరారు. ఝరాసంగంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. సభకు ఝరాసంగం మండలం నుంచి 10 వేల మంది తరలించనున్నామని, ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీటీసీ విజేందర్‌రెడ్డి, నాయకులు ఏజాజ్ బాబా, సంగమేశ్వర్‌పాటిల్, నర్సింహులు, నర్సింహగౌడ్, నాగన్న, లక్ష్మణ్‌యాదవ్, శామ్యూల్, శీను పాటిల్, జైపాల్, బషీర్‌సాబ్ పాల్గొన్నారు.

**ప్రతి గ్రామం నుంచి ప్రజలను తరలించాలి**

కోహీర్ పట్టణంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ మడుపతి రాజు, పీఏసీఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వహీద్, నేతలు సుభాశ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఆనంద్, జావిద్, కలీం, సందీప్, రమేశ్ పాల్గొన్నారు.



ఝరాసంగం : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం

# విస్తృతంగా వాహనాల తనిఖీ

- ఎలక్షన్ రూల్స్ పాటించాలి

ఝరాసంగం, నవంబర్ 21 : ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, కానుకలు తరలించే వారిపై జహీరాబాద్ పోలీసులు, ఎన్నికల అధికారులు వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేశారు. ఝరాసంగం మండలంలో జహీరాబాద్ నుంచి రాయికోడ్ మండలానికి వెళ్లే వాహనాలను ఎఫ్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657